వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 207 శనివారం | 17 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5

8లో..

చైతన్యలో ఘనంగా 12వ స్నాతకోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన చంద్రశేఖర్

డిగ్రీ పట్టాలను అందుకున్న విద్యార్థులు

బీజేపీ తొలి అడుగు ఓరుగల్లు

పార్టీ ప్రస్థానంలో ప్రత్యేక స్థానం

మొదటి ఎంపీ చందుపట్ల జంగారెడ్డి

ఇక్కడి ప్రజల తీర్పుతో మారిన చరిత్ర

రెండు నుంచి 303 సీట్లతో బలమైన పార్టీగా ఎదిగిన బీజేపీ

ఎన్ని మైళ్ల దూరమైన మొదటి అడుగుతో మొదలవ్వాలి.. అలాగే బీజేపీ ప్రస్థానంలో తొలి అడుగు పోరాటాల గడ్డ ఓరుగల్లు గడ్డ మీదనే మొదలైంది. బీజేపీ స్థాపించిన తొలినాళ్లలో అప్పటి అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ లోని హనుమకొండ నుంచి ఎంపీని పార్లమెంట్ కు పంపించిన ఘనత మన ఓరుగల్లు ప్రజలదే. 1984లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ 543 నియోజకవర్గాల నుంచి పోటీ చేసినప్పటికీ కేవలం రెండు సీట్లు మాత్రమే గెలిచింది. అందులో మొదటిది హనుమకొండ పార్లమెంట్ స్థానం కాగా, రెండోది గుజరాత్ లోని మెహ్సానా నియోజక వర్గం. 1980 నుంచి ఇప్పటి వరకు బీజేపీ సాగించిన ప్రస్థానంలో ఓరుగల్లు గడ్డది ప్రత్యేకమైన స్థానం. ఇంతింతై వటుడింతై అన్నట్లు ఇప్పుడు బీజేపీ దేశంలోనే బలమైన రాజకీయ పార్టీగా అవతరించింది. - వరంగల్ వాయిస్, ప్రతినిధి

వివరాలు 2లో..

వరంగల్ నుంచి మేడారానికి ప్రత్యేక బస్సులు

నేటి నుంచి నడపనున్న ఆర్టీసీ

430 బస్సులు సిద్ధం

డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్

WL-1
T.S. R.T.C
× మేడారం
ASHOK LEYLAND

2 లో..

పైసా ఖర్చు లేకుండా దర్శించుకునే ఏకైక జాతర మేడారం : మంత్రి సీతక్క

పైసా ఖర్చు లేకుండా దర్శనం చేసుకునే ఏకైక జాతర మేడారమని మంత్రి సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా మేడారంలో ఆర్టీసీ తాత్కాలిక బస్టాండ్ ను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మేడారంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో కంటే ఈసారి 6వేల బస్సులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులకు, అధికారులు ఓపికతో బస్సులు నడపాలని, భక్తులతో మర్యాదగా వ్యవహరించాలని మంత్రి సీతక్క సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వరంగల్ ఆర్ఎం శ్రీలత, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ పాల్గొన్నారు.

- వరంగల్ వాయిస్, మేడారం

నిరుద్యోగుల ఉపాధి కేంద్రంగా మేడారం

భద్రకాళి
మేకల ఫార్మ్
దేశివాళి మేక పోతులు అమ్మబడును.

- వినూత్నంగా స్వయం ఉపాధి వైపు యువత
- మేడారం జాతరలో బిజినెస్
- ఆలోచింపజేస్తున్న విద్యార్థుల ఆచరణ

వరంగల్ వాయిస్, మేడారం : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం. సుమారు కోటి మందికి పైగా తరలివచ్చే మేడారం జాతరలో వ్యాపారం జోరుగా సాగుతుంది. ఈ నెల 21 నుంచి 24 వరకు నాలుగు రోజుల పాటు జరిగే జాతరలో ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల్లో ఉపాధి పొందుతారు. (మిగతా 2లో..)

బీజేపీ తొలి అడుగు ఓరుగల్లు

పార్టీ ప్రస్థానంలో ప్రత్యేకం స్థానం

మొదటి ఎంపీ చందుపట్ల జంగారెడ్డి

ఇక్కడి ప్రజల తీర్పుతో మారిన చరిత్ర

రెండు నుంచి 303 సీట్లతో

బలమైన పార్టీగా ఎదిగిన బీజేపీ

వరంగల్ వాయిస్,ప్రతినిధి: బీజేపీని 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజ్‌పేయి, లాల్ కృష్ణ అద్వానీలు స్థాపించారు. ఆ తర్వాత 1984లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో భాజపా 543 నియోజకవర్గాలలో పోటీ చేయగా అందులో ఒకటి హనుమకొండ, రెండోది గుజరాత్ లోని మెహ్సానా నియోజక వర్గాలు మాత్రమే గెలుపొందింది.

మొదటి ఎంపీ చందుపట్ల జంగారెడ్డి..

ఈ ఎన్నికలో హనుమకొండ నుంచి చందుపట్ల జంగారెడ్డి విజయదుందుభి మోగించి చరిత్ర సృష్టించారు. అప్పటి బీజేపీకి ఇక్కడి ప్రజలు మద్దతు తెలిపి ఆయన్ని పార్లమెంట్ గడపను ఎక్కించారు. హనుమకొండ నుంచే కాదు మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి లోక్ సభలో బీజేపీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక వ్యక్తి చందుపట్ల జంగారెడ్డి కావడం విశేషం. అయితే రెండో సీటు మాత్రం గుజరాత్ లోని మెహ్సానా నియోజక వర్గం నుంచి ఏకే పటేల్ అనే బీజేపీ అభ్యర్థి గెలుపొందారు. బీజేపీ పార్టీ స్థాపించిన తొలినాళ్లలో పార్టీ తరపున పార్లమెంట్ లో ప్రాతినిధ్యం వహించిన వారు వీరు ఇరువురే.

ఓటమి పాలైన మహామహులు..

బీజేపీ 1984లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో 543 నియోజకవర్గాలలో పోటీ చేస్తే వాజ్ పేయి, అద్వానీ వంటి బీజేపీ అగ్రనాయకులందరూ పరాజయం పాలయ్యారు. 543 నియోజకవర్గాలలో కేవలం రెండింటిని గెలుపొందింది. లాల్‌కృష్ణ అద్వానీ రథయాత్ర ఫలితంగా 1989 లోక్‌సభ ఎన్నికలలో 88సీట్లను గెలుచుకొని జనతాదళ్‌కు మద్దతునిచ్చి వీ.పీ.సింగ్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడటానికి కారణం అయింది. అయోధ్యలో రామజన్మభూమి మందిరాన్ని కట్టాలనే ప్రయత్నంతో రథయాత్రలో ఉన్న అద్వానీని బీహార్ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ అరెస్టు చేసిన సందర్భాన అక్టోబరు 23, 1990న భాజపా తన మద్దతును వెనక్కి తీసుకోగా తదుపరి నెలలో జనతాదళ్ ప్రభుత్వం పడిపోయింది.

1991 ఎన్నికల్లో పెరిగిన సీట్లు..

బీజేపీ 1991 లోక్‌సభ ఎన్నికలలో తన స్థానాలను 120కి పెంచుకొని ప్రధాన ప్రతిపక్షంగా మారింది. కాంగ్రెస్ మైనార్టీ ప్రభుత్వంగా పాలన కొనసాగించింది. 1996లో లోక్‌సభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అతి పెద్ద రాజకీయ పక్షంగా అవతరించింది. అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ అటల్ బిహార్ వాజ్‌పేయిని ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించగా బీజేపీప్రభుత్వం లోక్‌సభ విశ్వాసం పొందుటలో విఫలమైంది. తత్ఫలితంగా వాజ్‌పేయి ప్రభుత్వం 13రోజులకే పతనమైంది.

రెండు నుంచి 303 సీట్ల వరకు..

బీజేపీ తొలిసారి 1984 లో రెండు సీట్లు గెలిచింది. ఆతర్వాత 1989లో జరిగిన ఎన్నికల్లో 88 సీట్లు గెలుచుకుంది. 1991 ఎన్నికలో 120కు పెంచుకొంది. 1999లో 183 స్థానాలు సాధించింది. ఆ తర్వాత మోడీ మానియాతో 2014లో 281 స్థానాలు, 2019లో 303 స్థానాలు గెలిచి బలమైన శక్తిగా మారింది.

మొదటి బీజేపీ ప్రభుత్వం..

1998లో లోక్‌సభ ఎన్నికలను మళ్లీ నిర్వహించగా భారతీయ జనతా పార్టీకి మళ్లీ అత్యధిక స్థానాలు లభించాయి. ఈ పర్యాయం భారతీయ జనతా పార్టీ ఇతర రాజకీయ పార్టీలతో కలిసి జాతీయ ప్రజాతంత్ర కూటమి (ఎన్‌డీఏ) ను స్థాపించింది. ఎన్‌డీఏకు లోక్‌సభలో బలం ఉన్నందున అటల్ బిహారీ వాజపేయి ప్రధాన మంత్రిగా కొనసాగారు. కాని 1999 మేలో ఆల్ ఇండియా అన్నా డీఎంకే అధినేత్రి జయలలిత భారతీయ జనతా పార్టీ నేతృత్వం లోని ఎన్‌డీఏ ప్రభుత్వానికి మద్దతును ఉపసంహరించుకొనగా మళ్లీ ఎన్నికలు అనివార్యమయ్యాయి. 1999 అక్టోబరులో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి 303 లోక్‌సభ స్థానాలను గెల్చింది. భారతీయ జనతా పార్టీకి ఇదివరకెన్నడు లభించనంత 183 స్థానాలు లభించాయి. అటల్ బిహారీ వాజ్‌పేయి ముచ్చటగా మూడో పర్యాయం ప్రధాన మంత్రి పీఠాన్ని అధిరోహించారు. అద్వానీకి ఉప ప్రధానమంత్రి హోదా లభించింది. ఈ సారి ఎన్‌డీఏ సంకీర్ణ ప్రభుత్వం పూర్తి 5 సంవత్సరాల కాలం అధికారంలో కొనసాగింది.

మోడీ ప్రధానిగా పదేళ్ల పాలన..

2014 సార్వత్రిక ఎన్నికలలో లోక్ సభ లోని 543 స్థానాలకు మునుపెన్నడూ లేనన్ని 281 స్థానాలు గెలుచుకున్న భాజపా (మిత్ర పక్షాలతో కలిసి జాతీయ ప్రజాస్వామ్య కూటమికి 337స్థానాలు గెలిచి నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేబట్టింది. ఆతర్వాత 2019 సార్వత్రిక ఎన్నికల్లో లోక్ సభ ఎన్నికల్లో 303 స్థానాల్లో విజయం సాధించింది. నరేంద్ర మోడీ నాయకత్వంలో మళ్లీ అధికారం చేపట్టింది.

మూడోసారి అధికారమే లక్ష్యంగా..

ప్రధానిగా నరేంద్ర మోడి కొనసాగిన ఈ పదేళ్ల కాలంలో బీజేపీని బలోపేతం చేశారు. మునుపెన్నడూ లేని విధంగా ప్రతిపక్షాల అంచనాలకు మించి పార్టీని ముందుకు నడిపాడు. అయితే మూడోసారి కూడా అధికారం చేపట్టేందుకు బీజేపీ ముందస్తు ప్రణాళికలతో ముందుకు సాగుతోంది. అయితే రామమందిర నిర్మాణం కూడా పూర్తి చేసుకొని ఈ సారి ఎన్నికలకు వెళ్లేందుకు బీజేపీ సిద్ధమైంది. అయితే ఇంతటి ఘన చరిత్రలో మొదటి ఎంపీని ఆపార్టీకి అందించి ముందుకు నడిపించింది మాత్రం ఓరుగల్లు ప్రజలేనని గర్వంగా చెప్పొచ్చు.

ఈ సారి వరంగల్ నుంచి ఎంపీని అందించేనా..

ఇంతటి ఘన చరిత్ర గల వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి బీజేపీ ఎంపీ సీటును కైవసం చేసుకునేందుకు కసరత్తులు చేస్తోంది. గెలుపు గుర్రానికే సీటు కేటాయించి తప్పక గెలవాలని ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా అన్ని వర్గాలను కలుపుకుపోయే అభ్యర్థి ఎంపికపై మల్లగుల్లాలు పడుతోంది. అయితే ఎంపీ స్థానాన్ని గెలిచే సత్తా గల నాయకుడి కోసం అన్వేషణ సాగిస్తోంది. యువతకు అవకాశం ఇచ్చి యువ ఓటర్లను తమవైపుకు తిప్పుకోవాలని ఆలోచన చేస్తోంది. ఈసారి ఎలాగైనా గెలిచి వరంగల్ గడ్డ నుంచి బీజేపీ తరుపున ఎంపీని అడుగుపెట్టించాలనే దృఢ సంకల్పంతో పార్టీ అధిష్ఠానం ఉంది.

వరంగల్ నుంచి మేడారానికి ప్రత్యేక బస్సులు

వరంగల్ వాయిస్, వరంగల్ : తెలంగాణ కుంభమేళా మేడారం - సారలమ్మ జాతరకు ఆదివారం నుంచి వరంగల్ లో ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందని ఆర్టీసీ హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తెలిపారు. వరంగల్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న న్యూ బస్ షెల్టర్ నుంచి ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్లు, తాగునీటి వసతి, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించినట్లు డీఎం వివరించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా నాలుగు క్యూలైన్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. క్యూలైన్ల కు సైతం నీడ ఉండేలా చలువ పందిళ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తుల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

అందుబాటులో 430 బస్సులు..

వరంగల్ లోని బస్ షెల్టర్ నుండి 430 బస్సులను భక్తులకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ నెల 18 నుంచి 25 వరకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా బస్సులను నడపడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన మహిళలకు తమ ఒరిజినల్ ఆధార్ , ఆయా గుర్తింపు కార్డులతో ఆర్డినరీ , ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. మగవారికి టికెట్ ధర రూ.250, 11 సంవత్సరాల లోపు బాలురకు రూ.140గా నిర్ణయించినట్లు తెలిపారు. వరంగల్ లోని మేడారం తాత్కాలిక బస్ పాయింట్ నుంచి

సుమారు రెండు లక్షల మంది భక్తులను మేడారంకు తరలించడానికి ఏర్పాటు చేసినట్లు డీఎం వివరించారు.

నగరంలో ఉచిత బస్సులు..

తిరుగు ప్రయాణంలో భక్తులను వారి వారి గమ్యస్థానాలకు చేర్చడానికి హనుమకొండ, వరంగల్, కాజీపేట ప్రాంతాలకు ఉచిత బస్సులను నడపనున్నట్లు డీఎం తెలిపారు. ములుగు రోడ్డు పాయింట్ నుంచి వరంగల్ రైల్వే స్టేషన్, హనుమకొండ బస్టాండు, కాజీపేట రైల్వే స్టేషన్ ల వరకు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఉచిత బస్సులను నడపడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్, విద్యుత్ శాఖ, రైల్వే శాఖ, కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర-2024 విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఎం భూక్య ధరంసింగ్ కోరారు.

నిరుద్యోగుల ఉపాధి కేంద్రంగా మేడారం

(మొదటి పేజీ తరువాయి..)


మేకల ఫార్మ్
హోల్‌సేల్ & రిటైల్
దేశవాలి మేక పోతులు అమ్మబడును
UPTO 30% OFF
గ్రూప్ 1 కి ప్రిపేర్ అయ్యాం..
ఉద్యోగాలు లేక ఉపాధి కోసం
ఏర్పాటు చేసుకున్న నిరుద్యోగులం..
మేడారం వచ్చే భక్తులందరు సహకరించండి.

ఈ జాతరను ఉపాధి అవకాశాలుగా ఎంచుకున్నారు కొంతమంది నిరుద్యోగులు. నిన్న మొన్నటి వరకు గ్రూప్స్ ప్రిపేర్ అయిన నలుగురు ఉద్యోగులు నోటిఫికేషన్ లేక వచ్చిన నోటిఫికేషన్ లో రద్దు కావడంతో చేసేదేం లేక వ్యాపారం వైపు మళ్లారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నలుగురు విద్యార్థులైన రుత్విక్, కరుణాకర్ మహేందర్, నవీన్ లు ఇందులో ముగ్గురు బీటెక్ పూర్తి చేయగా మరొకరు డిగ్రీ పూర్తి చేసి గ్రూప్స్ లక్ష్యంగా కోచింగ్ తీసుకుంటూ ప్రిపేర్ అయ్యారు. సంవత్సరాల తరబడి గ్రూప్స్ కు ప్రిపేర్ అయినా నోటిఫికేషన్లు వచ్చిన పరీక్షల దాకా వెళ్లకపోవడంతో చివరకు విసుగెత్తిన ఈ నలుగురు యువకులు స్వయం ఉపాధి గత్యంతరమని నిర్ణయించుకొని బిజినెస్ లో కి దిగారు. వీరికి ఆలోచన తట్టగానే మేడారం జాతర సమీపంలో ఉండడంతో మన వ్యాపారానికి మేడారం జాతరలో కలిసొస్తుందని నిర్ణయించుకొని జాతరకు నెల రోజుల ముందుగానే మేడారంలో ఖాళీ స్థలం అద్దెకు తీసుకున్నారు. వినూత్నంగా బిజినెస్ స్టార్ట్ చేశారు. జాతరకు వచ్చిన ప్రతి భక్తుడు మాంసం, కూల్ డ్రింక్స్ సేవించడం తప్పనిసరి. దీంతో పాటు జాతర పూర్తిగా అడవిలోనే జరగడంతో జాతర సమయంలోని నాలుగు రోజులు ఇసుకవేస్తే రాల్లంతా జనం మేడారంకు చేరుకుంటారు. దీంతో ఉండడానికి స్థలం దొరకక ఇబ్బందులు పడతారు. దీనిని సైతం దృష్టిలో పెట్టుకొని రెడీమేడ్ హార్ట్స్ అద్దెకివ్వడం కూడా ప్రారంభించారు. ఈ రెడీమేడ్ హాట్స్ ను రోజుకు వెయ్యి రూపాయలకు అద్దెకు ఇస్తున్నారు. మేడారంలో మాంసం వ్యాపారం జోరుగా సాగుతుంది. దీంతో ఈ నిరుద్యోగులు వివిధ ప్రాంతాల్లో మేకలను, గొర్రెలను కొనుగోలు చేసి జాతరలో విక్రయించడంతో పాటు కట్ చేసి ఇస్తున్నారు. స్వయం ఉపాధి మార్గంగా ఎంచుకోవడంతోపాటు వినూత్న బిజినెస్ కు మేడారంలో శ్రీకారం చుట్టిన ఈ యువకులు అందర్నీ ఆకర్షిస్తున్నారు. వీరి షాప్ ఎదుట మేము గ్రూప్ వన్ కు ప్రిపేర్ అయ్యాము. ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి పొందుతున్నామని, జాతరకు వచ్చే భక్తులు తమకు సహకరించాలని పెట్టిన ఫ్లెక్సీ అందర్నీ ఆలోచించేలా చేస్తోంది.

వన దేవతలను దర్శించుకున్న కోరే శ్రీనివాస్

వరంగల్ వాయిస్, నెల్లికుదురు : మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కోరే శ్రీనివాస్, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మహబూబాబాద్ శాసనసభ్యుడిగా డాక్టర్ మురళి నాయక్ ఎమ్మెల్యేగా గెలుపొందినందుకు గాను, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినందుకు మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలకు శనివారం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం రేవంత్ రెడ్డి చేసిన కృషికి తగిన ఫలితం లభించిందన్నారు. అదేవిధంగా మహబూబాబాద్ లో ఎమ్మెల్యేగా డాక్టర్ మురళి నాయక్ గెలవడం శుభ పరిణామమని తెలిపారు. ఈ శుభ సందర్భంగలో సమ్మక్క సారలమ్మలకు మొక్కు చెల్లించానని శ్రీనివాస్ చెప్పారు.

కాంగ్రెస్ పార్టీతోనే బీసీల అభివృద్ధి

వరంగల్ వాయిస్, మహబూబాబాద్ : కాంగ్రెస్ పార్టీతోనే బీసీల అభివృద్ధి సాధ్యమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, మానుకోట జిల్లా కాంగ్రెస్ నాయకులు శంతన్ రామరాజు అన్నారు. బీసీ కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానం చేసిన నేపథ్యంలో బీసీ నేతలు స్థానిక ఇందిరా సెంటర్ లో సంబురాలు చేసుకున్నారు. తొలుత తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చితపటానికి వినూత్నంగా పవిత్ర గంగానదీ జలంతో జలాభిషేకం నిర్వహించారు. అనంతరం టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా బీసీ కులగణనకు పచ్చజెండా ఊపడం బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. ఆరు గ్యారంటీలతో ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు కడుపులో పెట్టి చూసుకుంటున్నారన్నారు. మానుకోట ఎమ్మెల్యే డా.భూక్య మురళినాయక్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు బండోజు ఉపేంద్రా చారి, ఆరుద్ర వెంకటా చారి, నారాయణ్ సింగ్, మహ్మద్ అసిఫ్, పింద్రాల రాందాసు, రామరాజు ఉపేందర్ పటేల్, జహీరుద్దీన్, గుండోజు దేవేందర్, సిరిపురం వీరన్న, గుంజె హన్మంతు, గంద్రాతి మల్లేష్, తోట సురేష్, అలువాల లాలయ్య, వాసు, మైదం వీరన్న, నాళ్ల, ఆవేత్ కుమార్ పటేల్, ఖాజా, జియా, బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు

సైన్స్‌తోనే సమాజ ప్రగతి

వరంగల్ వాయిస్, మరిపెడ : సైన్స్ తోనే సమాజ ప్రగతి జరుగుతుందని ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు నందిగామ జనార్ధనా చారి అన్నారు. భౌతిక, రసాయన శాస్త్ర, జీవశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరంల సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలను శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడలో నిర్వహించారు. మరిపెడ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు నందిగామ జనార్ధనా చారి ప్రశ్న పత్రాల లింకును విడుదల చేసి ఆన్ లైన్ పద్దతిలో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ తోనే సమాజ ప్రగతి జరుగుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రశ్నించే , పరిశోధించే తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండెపుడి విద్యార్థులు బి.మనోహర్, పి.చందనలు మొదటి, రెండు స్థానాలలో నిలిచారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రామగిరి మధు, కేదారి, రాజు, మొగిలి, ప్రకాష్, స్వప్న, శౌరి, జహెదా బేగంలు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

వరంగల్ వాయిస్, తొర్రూరు: తొర్రూరు మండలం అమ్మా పురం జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తరగతి విద్యార్థులు ఈరోజు సుమారు 30మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి వారి ప్రతిభను చాటుకున్నారన్నారు. అందరూ కూడా చాలా చక్కగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించారని మెచ్చుకున్నారు. అంతేకాకుండా ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, ఉన్నతమైన లక్షణాలు, జీవితంలో స్థిరపడడానికి కావలసిన అవగాహన ఏర్పడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వయం పరిపాలన ప్రధానోపాధ్యాయురాలిగా కర్రె మమత, డీఈఓగా కే సందీప్ వ్యవహరించారు. ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు వీరన్న, మంజుల, నాగ మల్లయ్య, రాజా, బేగం, సరిత, కళ్యా ణి, సంగీత, లక్ష్మయ్య, నాగరాజు, విజయ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ క్యాంప్‌లు నిర్వహిస్తాం

డాక్టర్ నాయిని గోదా రెడ్డి

వరంగల్ వాయిస్, హనుమకొండ : వడ్డేపల్లిలోని పింగిలి డిగ్రీ కళాశాలలో శనివారం నాయిని విశాల్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి తనయురాలు డాక్టర్ నాయిని శ్రీ గోదారెడ్డి, అల్లుడు దేవన విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ గోదా రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం పరీక్షల సన్నద్ధత, రుతు పరిశుభ్రత, గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్లపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రతి నెలకొకసారి నాయిని విశాల్ రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ లు నిర్వహిస్తామని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం మహిళలకు సానిటరీ ప్యాడ్స్ అందజేశారు.

కుల గణనకు అసెంబ్లీ తీర్మానం హర్షణీయం

వరంగల్ వాయిస్, రేగొండ : రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన చేపట్టేందుకు అసెంబ్లీలో తీర్మానించడం హర్షణీయమని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర కన్వీనర్ డా. బండారి దేవేందర్ అన్నారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ 1931 నుంచి నేటి వరకు దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేయకపోవడం వల్ల బీసీలు ఉపాధి, విద్యా, రాజకీయ, వివిధ రంగాలలో తీవ్ర అన్యాయానికి గురయ్యారన్నారు. పశువులకు, పక్షులకు లెక్కలు తీసుకున్న గత ప్రభుత్వాలు మనుషులను కులాల వారీగా లెక్కించడంలో మీన మేషాలు లెక్కించారన్నారు. శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికరంలోకి వస్తే బీసీ కులగణన చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగానే, అధికారంలోకి వచ్చాక నిన్న అసెంబ్లీలో కులగణన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్వర్యంలో బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కులగణన తీర్మానాన్ని ప్రవేశపెడితే ఏకగ్రీవంగా ఆమోదించడం సంతోషమన్నారు. త్వరలోనే కులగణన పూర్తిస్థాయిలో చేసి అన్ని కులాల వారీగా లెక్కలను శ్వేతపత్రం ద్వారా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇదే మాదిరిగా దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణన చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు బోయిన వినోద్ కుమార్ యాదవ్, వావిలాల రమేష్, చరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మొలుగూరి భిక్షపతిని కలిసిన కొయ్యడ శ్రీనివాస్

శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

వరంగల్ వాయిస్, పరకాల : మాజీ ఎమ్మెల్యేమొలుగూరి భిక్షపతి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జి దీపా దాస్ మున్షి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా శనివారం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరకాల కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ, సమన్వయకర్తల కమిటీ మాజీ ఎమ్మెల్యే భిక్షపతి ఇంటికి వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొలుగూరి భిక్షపతి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను కలుపుకొని పోతూ పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ మొలుగూరి భిక్షపతి చేరికతో కాంగ్రెస్ పార్టీకి కొండంత బలం వచ్చిందని, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో మొలుగూరి భిక్షపతి సలహాల మేరకు పరకాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నాల గోనాదు, పరకాల పట్టణ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోరండ్ల వేణు, ఉపాధ్యక్షుడు ఒంటేరు శ్రవణ్, సురా సతీష్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి, సమన్వయకర్తలు కొలుగూరి రాజేశ్వరరావు, బుర్ర రాజమౌళి, రంజాన్ అలీ, మెరుగు శ్రీశైలం, సోషల్ మీడియా ఇంచార్జి గడ్డం శివ, ఎండీ సాబీర్, బొచ్చుకట్టయ్య, ఏక బొబ్బిలి, జి.రమేష్, ఎండీ షఫీ, ఎండీ అసిఫ్, సాదిక్ పాషా, తిరుపతిరావు, కిషోర్, బొచ్చు బాబు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జాతి గౌరవం కేసీఆర్

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

హాజరైన దాస్యం వినయ్ భాస్కర్, పార్టీ నేతలు

వరంగల్ వాయిస్, హనుమకొండ : కేసీఆర్ తోటే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, స్వరాష్ట్రం సాధించిన ఉద్యమకారుడు, మహనీయుడు కేసీఆర్ అని, సాధించిన తెలంగాణను దేశంలోనే అగ్రభాగాన నిలిపిన పరిపాలన దక్షుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన అభివృద్ధి ప్రదాత, తెలంగాణ హక్కుల కోసం తెగించి కొట్లాడే పోరాట యోధుడు కేసీఆర్ అని ఆయన కొనియాడారు. కేసీఆర్ 70వ జన్మదినం సందర్భంగా బీఆర్ ఎస్ పార్టీ హనుమకొండ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, మాజీ కుడా చైర్మన్లు సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి, మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్ సింగ్, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ల ఆధ్వర్యంలో..

వరంగల్ వాయిస్, వరంగల్ : భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని గవిచర్ల ఎక్స్ రోడ్ వద్ద 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ ను కట్ చేసి, పండ్ల పంపిణీ చేసి, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శంకేసి లింగమూర్తి, మండల సురేష్, మండల లక్ష్మయ్య, పాల రంజిత్, నిమ్మల సదానందం యాదవ్, మహిళా అధ్యక్షురాలు ఆవునూరి లక్ష్మి, మహిళా నాయకురాల్లు శంకేసి రాధిక, అడుప కవిత, అంబటి రమ, మునుకుంట్ల రజిని, మచ్చ కవిత, చిట్ల రమ్య, నాయకులు కలకోట్ల రమేష్, ఈదుల భిక్షపతి, గంధ్రాతి మల్లికార్జున్, ఆడెపు రఘు, పూల శివ, కారు శ్రీపాల్, మచ్చ కోటేశ్వర్, మహమ్మద్ అలీ, సుందర్, తిలక్, థామస్, బాలు, పకీర్, రాజు, సురేందర్, బెనర్జీ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉర్సు ఆర్య సమాజ్‌లో..

వరంగల్ వాయిస్, వరంగల్ : బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మళ్లీ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. కేసీఆర్ 70 వసంతాలు పూర్తి చేసుకొని 71సంవత్సరంలో అడుగు పెట్టుకున్న సందర్భంగా ఉర్సు ఆర్య సమాజ్ మందిరంలో మంత్రి గుడిమల్ల వేద ప్రకాష్ మంత్రోచ్చారణ మధ్య కార్పొరేటర్ మరుపల్ల రవి దేవయాగం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లను పంచి పెట్టారు. ఈ దేవయాగంలో మంత్రి గుడిమల్ల వేద ప్రకాష్, గుడిమల్ల శ్రీను, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్, కార్యదర్శి వనం కుమార్, జిల్లా నాయకులు వగిలి శెట్టి అనిల్‌కుమార్, మరుపల్ల గౌతమ్, గజ్జి సాంబయ్య, పోలేపాక రాజన్ బాబు, వంగరి సురేష్ శెట్టి, మోహన్, వగిలి శెట్టి సంజీవ్, అవునూరి సునీత, నాంపెల్లి మంజుల, కెంచ పద్మ, చీర రమేష్, మునిరుద్దీన్, తవుటంనరసింహా, మంద నవీన్, పోగుల రాజు, వేల్పుగొండ నరసింహా, కళ్యాణపు వెంకటేశ్వర్లు, నరిగే సదానందం ఉన్నారు.

రేగొండ మండలంలో..

వరంగల్ వాయిస్, రేగొండ : ఉమ్మడి రేగొండ మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను కార్యకర్తలు, అభిమానులు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఉమ్మడి రేగొండ మండలంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ఇందిరాగాంధీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో, కొత్తపల్లి గోరి మండలంలో బంగ్లా (మసీద్) వద్ద పార్టీ అధ్యక్షుడు మటికే సంతోష్ అధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిలుగా జడ్పీటీసీ సాయిని విజయ, పీఏసీఎస్ నడిపెల్లి విజ్జన్ రావు పాల్గొని కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ కి శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు అభిమానులు కొందరు ఆలయాల్లో పూజలు చేయగా మరికొందరు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కొడవటంచ ఆలయ చైర్మన్ కొలుగకూరి రాజేశ్వరరావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, ఎంపీటీసీ ఎంఏ హమీద్, రేగొండ టౌన్ అధ్యక్షుడు కొలేపాక భిక్షపతి, మాజీ సర్పంచ్ లు పాతపల్లి సంతోష్, చిగురుమామిడి రాజు, జూపాక నీలాంబరం, మరబోయిన ధనుంజయ, దగ్గు వెంకటేశ్వరరావు, పబ్బ శ్రీనివాస్, రియాజ్ పాషా, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పేరాల ప్రశాంత్, ఫర్టిలైజర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు వడ్లకొండ మల్లికార్జున్, సోషల్ మీడియా ఇంచార్జి దట్ల రాజేందర్, నిమ్మల రాజు, తెరాస మండల ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, సుదనబోయిన విష్ణు యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు అమ్ముల రాజయ్య, రగుసాల తిరుపతి, పసుల అశోక్, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

మొక్కను నాటిన ఎంపీ వద్దిరాజు

వరంగల్ వాయిస్, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, అభివృద్ధి ప్రధాత, భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మొక్క నాటి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసంలో ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, బీఆర్ఎస్ నాయకులు మానవతారాయ్ తదితరులతో కలిసి మామిడి మొక్క నాటి జనహృదయ నేత కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.

సంబురంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

వరంగల్ వాయిస్, పరకాల : తెలంగాణ పోరాట యోధుడు, తెలంగాణ రథసారధి, ఉద్యమ నాయకుడు, స్వరాష్ట్ర సాధకుడు, తెలంగాణ జాతిపిత, తెలంగాణ బాపు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజా సేవ చేయాలని, పరకాల పట్టణ%శీ%లోని పలు వార్డులలోని ఆలయాలలో, చర్చి, మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పరకాల మాజీ శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ పరకాల పట్టణ కమిటీ అధ్యక్షులు డాక్టర్. మడికొండ శ్రీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సమన్వయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, వార్డు కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల బాధ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌లో..

వరంగల్ వాయిస్, ఆత్మకూర్ : మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు 70వ పుట్టినరోజు సందర్భంగా శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పాపని రవీందర్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఆత్మకూర్ మండల వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, సొసైటీ డైరెక్టర్ నత్తి సుధాకర్, వీర్ల వెంకటరమణ, కో ఆప్షన్ నెంబర్ ఎండి అంకుష్, ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రవీణ్ రెడ్డి, పొగాకుల సంతోష్ గౌడ్, పార్శ రవీందర్, భాషబోయిన పైడి, భాషబోయిన సాగర్, నత్తి రవి, కొమ్ము కుమారస్వామి, పెరుమాళ్ల భిక్షపతి, భాషబోయిన ఐలయ్య, ఉప సర్పంచ్ రేవూరి సంపత్ రెడ్డి, భగవాన్ రెడ్డి, కటాక్షపూర్ సర్పంచ్, తదితర నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరంఆత్మకూర్ నూతన సీఐ సతీష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.

స్వరాష్ట్రం సాధించిన మహనీయుడు కేసీఆర్

వరంగల్ వాయిస్, మరిపెడ : స్వరాష్ట్రం సాధించిన ఉద్యమ కారుడు, మహనీయుడు కేసీఆర్ అని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. శనివారం తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మ దినోత్సవాన్ని మరిపెడ పట్టణంలో యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పండ్లను నవీన్ రావు పంపిణీ చేశారు. ఆస్పత్రి ఆవరణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ లతీఫ్, మార్కెట్ మాజీ డైరెక్టర్లు మక్సుద్, గంట్ల మహిపాల్ రెడ్డి, నాయకులు మాజీ సర్పంచ్ లు నరసయ్య, రెడ్యా, గంధశిరి కృష్ణ, అల్వాల శ్రీనివాస్, వస్త్రం భాస్కర్ నాయక్, వీరన్న, మరిపెడ యూత్ నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ పెట్రో ఫిల్లింగ్ స్టేషన్‌కు మూడు అవార్డులు

వరంగల్ వాయిస్, హనుమకొండ : తెలంగాణ రాష్ట్ర డీలర్స్ అవార్డ్స్ 2023–24 సంవత్సరానికి వరంగల్ కమిషనరేట్ పోలీస్ విభాగం అధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ స్టేట్ పోలీస్ వెల్ఫేర్ సోసైటీ వరంగల్ కాకతీయ ఫిల్లింగ్ స్టేషన్ మూడు అవార్డులను కైవసం చేసుకొని చాంఫియన్ ఆఫ్ చాంఫియన్స్‌గా నిలిచింది. ప్రతి ఏడాది భారత్ పెట్రోలియం సంస్థ డీలర్స్‌కు ప్రకటించే అవార్డుల్లో భాగంగా ఈ ఏడాది వాహనదారులకు అందించే పెట్రోలు, డిజిల్ నాణ్యత, తూనికలు, పెట్రో ఫిల్లింగ్ స్టేషన్ నిర్వహణలో వరంగల్ టెరిటోరియల్ లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పెట్రో ఫిల్లింగ్ స్టేషన్ ఉత్తమంగా నిల్వడంతో భారత్ పెట్రోలియం సంస్థ పోలీస్ పెట్రో ఫిల్లింగ్ స్టేషన్‌కు మూడు అవార్డులతో పాటు చాంఫియన్ ఆఫ్ చాంఫియన్స్ షీల్డ్‌ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పెట్రో ఫిల్లింగ్ స్టేషన్ ఇంచార్జి సురేంద్రతో పాటు, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ ప్రభాకర్ రెడ్డిలకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. అనంతరం పెట్రో ఫిల్లింగ్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలియజేస్తూ నాణ్యమైన పెట్రో ఉత్పత్తులను అందజేసి వాహనదారులు అభిమానాన్ని సాధించడంతో పాటు నిరుద్యోగ యువతకు ఈ పెట్రో ఫిల్లింగ్ స్టేషన్ ద్వారా ఉపాధి కల్పించడం చాలా సంతోషంగా ఉందని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

కుటుంబ సభ్యులకు వృద్ధురాలి అప్పగింత

మట్వాడ
పోలీస్
రిసెప్

వరంగల్ వాయిస్, రేగొండ : మండలంలోని పొనుగోండ్ల గ్రామానికి చెందిన గంపల లచ్చుమ్మ దారి తప్పి నగరానికి చేరిట్లుగా మట్టేవాడ బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ విజేందర్‌కు సమాచారం రావడంతో సదరు దారి తప్పి వచ్చిన వృద్ధురాలిని కానిస్టేబుల్ దేవేందర్ చేరదీసి వృద్ధురాలికి భోజనం అందిందించారు. అలాగేరాత్రి వేళ స్థానిక సఖి సెంటర్ లో ఆశ్రయం కల్పించి శనివారం వృద్దురాలి బంధువులకు సమాచారం ఇవ్వడంతో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వృద్దురాలి మనవడికి మట్టేవాడ పోలీసులు ఆమెను అప్పగించారు. దారి తప్పి నగరానికి చేరిన వృద్ధురాలిని చెరదీసి బందువులకు అప్పగించడంలో చొరవ చూపిన కానిస్టేబుల్ దేవేందర్ ను వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మట్టేవాడ, ఇంతేజార్ గంజ్, మీల్స్ కాలనీ ఇన్ స్పెక్టర్లు గోపి, పవన్ కుమార్, మల్లయ్య పాల్గొన్నారు.

సీపీని కలిసిన కేయూ ఇన్‌స్పెక్టర్లు

వరంగల్ వాయిస్, హనుమకొండ : పరకాల, కేయూసీ పోలీస్ స్టేషన్ల నూతన ఇన్ స్పెక్టర్లుగా బాధ్యత చేపట్టిన రవిరాజ్, చేరాలు శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మార్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

వరంగల్ వాయిస్, నడికూడ : నమండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కోడెపాక సురేష్ తండ్రి కొడపాక వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, శనివారం రోజున గ్రామానికి చెందిన వాయుపుత్ర ఆటో యూనియన్ తరపున అతడి కుటుంబానికి రూ.13,300 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు రాచమల్ల నరేష్ ,ఉపాధ్యక్షుడు అల్లం వజ్రం, వెన్నం శ్రీనివాస్, మాచ బోయిన సురేష్, మేదరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

మాసిపోయిన అంగి మొలుగూరి

పార్టీ మార్పుతో బీజేపీకి నష్టమేమీ లేదు

బీజేపీ నేతలు పెసరు విజయ్ చందర్ రెడ్డి, కాళీ ప్రసాద్ రావు

వరంగల్ వాయిస్, పరకాల: బీజేపీ దేశంలో అతిపెద్ద పార్టీ అని పార్టీలోకి వచ్చి పోయే వాళ్లతో నష్టమేమి లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి, గుజ్జ సత్యనారాయణ రావు, నియోజకవర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ బీజేపీ అని, దేశంలోని అతిపెద్ద పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. రాబోయే ఎంపీ ఎన్నికలలో 10ఎంపీ స్థానాలను గెలుచుకోవడం ఖాయమని అన్నారు. ఈనెల 21న కాకతీయ బస్సు యాత్ర కార్యక్రమం భద్రాచలం నుంచి పాలకుర్తి సోమనాథ్ ఆలయం వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఏ సంక్షేమ కార్యక్రమాలు పెట్టిందో ప్రజలకు వివరించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల బీజేపీకి కలిగే నష్టమేమీ లేదని, ఇలాంటి వ్యక్తులు వచ్చి పోవడం కొత్తేమీ కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు సీబీఐ ఎంక్వయిరీ పెట్టి కాళేశ్వరంపై జరిగిన అవినీతిని బయటపెడదామని డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడెందుకు అవినీతిపై సీబీఐ ఎంక్వయిరీ పెట్టట్లేదని ప్రశ్నించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాలలో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అధికార దుర్వినియోగం చేస్తే బీజేపీ ఉద్యమానికి వెనకాడదని హెచ్చరించారు. కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ బీజేపీ నుంచి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే తో బీజేపీకి జరిగే నష్టమేమీ లేదని, ఆయన అవసరాల కోసమే బీజేపీలోకి వచ్చి వెళ్లిపోయాడని ఎద్దేవా చేశారు. బీజేపీ ఒక సైదాంతిక పార్టీ అని, ఇలాంటి పార్టీలో ఉన్నందుకు గర్వపడుతున్నామని అన్నారు. రాబోయే ఎన్నికలలో బీజేపీని గెలిపించేందుకు పార్టీ కార్యకర్తలు అందరూ నూతన ఉత్తేజంతో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, మండల అధ్యక్షులు ఇరుసడ్ల సదానందం, గోగుల రాజిరెడ్డి, బిల్ల రమేష్, ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్ , కుక్కల విజయ్, గోనెల కోటి, సీనియర్ నాయకులు పగడాల రాజు కుమార్, మొలుగూరి శ్రీనివాస్, కొమ్మిడి మహేందర్ రెడ్డి, సాంబ రెడ్డి, పరకాల పట్టణ కౌన్సిలర్లు కోలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మారేడు కొండ భాస్కరాచారి, ఆకుల రాంబాబు, పిట్ట కిషోర్, ఆకుల శ్రీధర్, బీరం రాజిరెడ్డి, ముత్యాల దేవేందర్, మహిళా నాయకురాలు వెలిశెట్టి శారద, బాలాజీ మురళి, ముస్కె సురేష్, కాసాగాని రాజ్ కుమార్, సల్పల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు వ్యక్తి వద్ద మిషన్ భగీరథ వాటర్ పైపు

డీఈకి చరవాణిలో ఫిర్యాదు

నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్న అధికారి

వరంగల్ వాయిస్, తొర్రూరు : తొర్రూరు డివిజన్ కేంద్రంలోని స్థానిక పాలకేంద్రం సమీపంలో గల వైన్స్ ముందు సైడ్ డ్రైనేజీ మురుగు నీరు పోయేందుకు మిషన్ భగీరథకు సంబంధించిన వాటర్ పైపును ఓ వ్యక్తి ఉపయోగిస్తున్నారు. ఈ పైపును సదరు వ్యక్తి తన ఇంటిలో ఏర్పాటు చేసిన వైన్స్ ముందు జేసీబీతో మురుగు కాలువకు కోసం ఏర్పాటు చేస్తుండగా స్థానికులు గమనించారు. ఈ విషయంపై ఆవ్యక్తిని వివరణ కోరగా మిషన్ భగీరథ ఏఈ తనకు స్నేహితుడని, తనే వాటర్ పైప్ ఇచ్చారని చెబుతున్నారు. మీకు కూడా కావాలంటే ఇలాంటి పైపులను ఇప్పిస్తానని, అలాగే తన వెహికల్ లో పైపులను వేసి పంపిస్తానని అంటున్నాడు. మిషన్ భగీరథ పైపు తీసుకెళ్లిన వ్యక్తి తనకు తెలియదని, అతడిపై తక్షణమే చర్య తీసుకోవడం జరుగుతుందని మిషన్ భగీరథ ఏఈని వివరణ కోరిన సమయంలో చెప్పిన సమాధానం.. అయితే క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ఇంతవరకు కూడా ఆ మిషన్ భగీరథ పైప్ ను ఏఈ స్వాధీనం చేసుకోకపోవడంలో మర్మం ఏమిటో అని స్థానికులు చర్చించుకుంటున్నారు.

దాటవేసే ధోరణిలో మిషన్ భగీరథ డీఈ..

మిషన్ భగీరథకు సంబంధించిన వాటర్ పైపును ఓ ప్రైవేటు వ్యక్తి ఎలాంటి పర్మిషన్ లేకుండా తన ఇంటి ముందు మురుగు నీరు పోయేందుకు ఉపయోగించడంపై మిషన్ భగీరథ డీఈని చరవాణి ద్వారా వివరణ కోరగా మూడు రోజులు సమయం ఇవ్వండని, తర్వాత ఆ పైపును తొలగిస్తామని, అతడిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారం రోజులు గడుస్తున్నా ఆ వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, పైపును కూడా స్వాధీనం చేసుకోకుండా ఏఈ, డీఈ నిర్లక్ష్యం వహిస్తూ ప్రభుత్వ సొమ్మును ప్రైవేటు వ్యక్తికి అప్పగించడంపై సర్వత్రా విమర్శులు వినిపిస్తున్నాయి. ఏఈ, డీఈలపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని, పైపును స్వాధీనం చేసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

వైద్య పరీక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

డీఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష్

వరంగల్ వాయిస్, మహబూబాబాద్ : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్య పరీక్షలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ.అంబరీష్ తెలిపారు. శనివారం ఐడీఓసీలోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సీనియర్ ట్యూబర్క్లోసిస్ లాబొరేటరీ సూపర్వైజర్స్ , సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్స్‌లకు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ అంబరీష్ అధ్యక్షతన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ రెండు వారాల నుంచి దగ్గు ఉన్నచో తెమడ పరీక్ష, అవసరమైతే ఎక్స్ రే తీయించుకోవాలని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్కూటర్ క్యాంప్స్ పెట్టాలని, డీబీటీ ఆన్ లైన్ లో చేయాలని, అదే విధంగా టీబీ ఉన్న వారికి రూ.500 పోషకాహారం కోసం ఇవ్వడం జరుగుతుందని, ఇది పేషెంట్లు అందరికీ అందేటట్టు చూడాలన్నారు. అవుట్ కం పెంచాలని, క్యూ రేటు కూడా 90శాతం ఎక్కువ ఉండే విధంగా చూడాలని టీబీ సూపర్వైజర్స్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మురళీధర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ, డాక్టర్ విజయ్ కుమార్ డీఐఓ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, వడ్డెబోయిన శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్, కేవీ రాజు, హెల్త్ ఎడ్యుకేటర్, డీపీఓ రుక్ముద్దీన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్, టెన్త్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ సిక్తా పట్నాయక్

వరంగల్ వాయిస్, హనుమకొండ : జిల్లాలో ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఈనెల 28న ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్, మార్చి 18 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో శనివారం సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్, పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. సమస్యాత్మక పరీక్ష కేంద్రాలను గుర్తించి అక్కడ పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని, పోలీసు భద్రత పటిష్టంగా ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాల నిఘా తప్పనిసరిగా ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొ న్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. ఈ నెల 26న పరీక్షల నిర్వహణపై విద్యాశాఖ, పోలీస్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్ మోహన్ రావు, జీడబ్ల్యూఎంసీ డిప్యూటీ కమిషనర్ రవీందర్, పోలీస్ శాఖ నుంచి ఏసీపీ కిరణ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డీఐఈవో)ఎ.గోపాల్, జిల్లా విద్యా శాఖ అధికారి(డీఈవో) డాక్టర్ ఎండీ.అబ్దుల్ హై, ఎస్సై కొమురెల్లి, రవాణా శాఖ ఎంవీఐ కె.వేణు, పోస్టల్ శాఖ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, ఆర్టీసీ ఏడీసీ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడీఈ అశోక్, విద్యాశాఖ ఏసీజీ చలపతిరావు, జిల్లా ట్రెజరీ శాఖ సీనియర్ అసిస్టెంట్ వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ సురేందర్‌కు ఆత్మీయ వీడ్కోలు

వరంగల్ వాయిస్, రేగొండ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి గుడిసెల సురేందర్ గౌడ్ సాధారణ బదిలీలో భాగంగా ఖమ్మం జిల్లా కారేపల్లి మండలానికి బదిలీ అయిన సందర్భంగా స్థానిక రైతు వేదికలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ పున్నం లక్ష్మి రవి పాల్గొని శాలువాతో సత్కరించారు. మండలంలోని అయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీడీఓ కార్యలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల, పీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సిబ్బంది ఎంపీడీఓ సురేందర్ గౌడ్ శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో నూతన ఎంపీడీవో ఎం వెంకటేశ్వరరావు, ఎంపీఓ గడ్డం రాంప్రసాద్ రావు, ఎంఈఓ ప్రభాకర్, ఏవో వాసుదేవరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సతీష్, టైపింగ్ విజయ్, ఏపీఓ జహీర్ పాషా, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ అయిలి శ్రీధర్ గౌడ్, కార్యదర్శులు, టెక్నిక్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

వరంగల్ వాయిస్, హనుమకొండ : కేయూసి రోడ్డులోని శ్రీరామ్ జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయంలో రూ.15లక్షల ప్రమాద బీమా చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. కేయూ క్రాస్ రోడ్డు లోని శ్రీరామ్ జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీలో ప్రమాద బీమా చేసిన పాతకోటి లక్ష్మణ్ అనే వ్యక్తి ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా ఆయన భార్య పాతకోటి దుర్గారాణికి రూ.15 లక్షల విలువైన ప్రమాద చెక్కును సంస్థ బ్రాంచ్ మేనేజర్ అంటి నాగేంద్ర అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు మేడిపల్లి శివకుమార్, అరుకాల హరీష్, అకౌంటెంట్ కోడూరి శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం

Farewell & Annual Day

వరంగల్ వాయిస్ హనుమకొండ: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏ గోపాల్ అన్నారు. శనివారం హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల(కో ఎడ్యుకేషన్)లో ఘనంగా ఫేర్ వెల్ అండ్ అన్యువల్ డే వేడుకను నిర్వహించారు. ఈ కార్రృమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ధర్మేంద్ర అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హనుమకొండ, వరంగల్ జిల్లాల ఇంటర్మీడియట్ విద్యాధికారులు ఏ.గోపాల్, కె మాధవరావు హాజరయ్యారు. సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక,ఆర్థిక, రాజకీయ పరమైన అంశాల పట్ల అవగాహన,పెద్దల పట్ల గౌరవం కలిగి లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. అనంతరం చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, జాతీయస్థాయి పోటీల్లో పలు విభాగాల్లో ప్రథమ స్థానాన్ని సాధించిన విద్యార్థిని విద్యార్థులను, అదేవిధంగా జనవరి 26 సందర్భంగా కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్తులు ప్రదర్శించిన దేశభక్తి, ఆధ్యాత్మిక, జానపద నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ దివాకర్, కళాశాల సీనియర్ అధ్యాపకులు మాధవి, జీజేఎల్ఏ రాష్ట్ర అసోసియెట్ ప్రెసిడెంట్ ఈ శ్రీనివాస్ రెడ్డి, బాబురావు, శంకర్ నారాయణ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలి

వరంగల్ వాయిస్, మరిపెడ : బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మతతత్వ విధానాలను అమలు చేస్తుందని, ఆ విధానాలను వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తిప్పి కొట్టి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ. నరేంద్ర మోడీ ప్రభుత్వం మీద దేశ వ్యాప్తంగా రోజు రోజు కు వ్యతిరేకత పెరుగుతుందన్నారు. దీనికి నిదర్శనమే నిన్నా నిర్వహించిన గ్రామీణ భారత్ బంద్ విజయవంతం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల కార్యదర్శి దుండి వీరన్న, నాయకులు బానాల రాజన్న, నందిపాటి వెంకన్న, కాందల రమేశ్, ఆల్లి శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

బాధితులకు అండగా భరోసా సెంటర్

జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

వరంగల్ వాయిస్, భూపాలపల్లి : బాధిత మహిళలు, బాలలు అధైర్య పడకుండా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా భరోసా సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు, దీనిలో భాగంగానే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్ ను ప్రారంభించుకున్నామని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. భరోసా కేంద్రాన్ని జిల్లా పోలీసు కార్యాలయం సమీపంలోని సింగరేణి భవనంలో ఏర్పాటు చేయడం చేయడం జరిగింది. నేటి నుంచి బాధిత మహిళలకు, బాలలకు ఈ కేంద్రం అన్ని రకాలుగా సహాయకారిగా ఉంటుందని లైంగిక వేధింపులకు గురైన మహిళలకు, బాలలకు ఆసుపత్రులు, పోలీస్ స్టేషన్ల కు దూరంగా ఒక మంచి వాతావరణంలో వైద్యాన్ని, న్యాయ సహాయం, కౌన్సిలింగ్ వివిధ రకాలైన అన్ని సౌకర్యాలు ఒకే గొడుగు కింద అందించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్స్ సేఫ్టీవింగ్ పర్యవేక్షణలో షీ టీమ్స్, భరోసా కేంద్రాలు విజయవంతంగా పనిచేస్తున్నాయన్నారు. మహిళలు, బాలలపై నమోదైన కేసుల్లో, కేసు నమోదు తర్వాత నుండి విచారణ పూర్తయి, కోర్టులో చార్జి చార్జిషీట్ సమర్పించే వరకు, బాధితులకు అన్ని రకాల సపోర్ట్ ఈ భరోసా కేంద్రం ద్వారా అందించడం జరుగుతుందనీ, ఎస్పీ ఖరే పేర్కొన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ ఏ.నరేష్ కుమార్, భూపాలపల్లి, కాటారం, వర్టికల్ డీఎస్పీలు ఏ.సంపత్ రావు, జి.రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, భరోసా సెంటర్ ఇంచార్జి సీఐ అజయ్ కుమార్, జిల్లా పరిధిలోని సీఐలు, ఎస్సైలు, భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

నూతన తహశీల్దార్‌కు ఘన సన్మానం

వరంగల్ వాయిస్, మల్హర్: మండల కేంద్రమైన తాడిచెర్ల తహశీల్దార్ కార్యాలయంలో ఇటీవల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన కె.రవికుమార్ ను సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ సభ్యులు మాట్లాడుతూ రైతులు, విద్యార్థుల సమస్యలు సకాలంలో పరిష్కారం చేయాలని తహశీల్దార్ ను కోరారు. స్పందించిన తహశీల్దార్ ప్రజలకు, రైతులకు భూ సంబంధించిన ఎలాంటి సమస్యలున్న దళారులను ఆశ్రయించకుండా నేరుగా కార్యాలయంలో కలవాలన్నారు. ఆర్టీఐ సంబంధించిన ఎలాంటి సమాచారమైన సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, కార్యదర్శి బండి సుధాకర్ సభ్యులు కేశారపు సురేందర్, ఇందారపు రాకేష్, ఇందారపు రంజిత్, గుగ్గిళ్ల రాజుకుమార్, ఓదెలు, ఇందారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

తల్లులను దర్శించుకున్న వేణుగోపాల్ రావు

వరంగల్ వాయిస్, ములుగు : ప్రభుత్వ సలహాదారుడిగా అవకాశం వచ్చాక మొదటిసారిగా హర్కర వేణుగోపాల్ రావు మేడారం సమ్మక్క, సారక్కలను దర్శించుకున్నాను. వన దేవతలైన సమ్మక్క సారక్కల దీవెనలు తమ ప్రభుత్వానికి ఉండాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సమ్మక్క జాతరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ సీతక్క ప్రజామోదంతో, సమ్మక్క సారక్క దీవెనలతో గెలిచి మంత్రి అయ్యారని గుర్తు చేశారు. వంద రోజులలో అన్ని పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఇది ప్రజా పాలన అని ప్రజలు విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువగా మరింత సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

RAZESH DANDA

తొలగిన అడ్డంకులు

సందీప్ కిషన్ హీరోగా వీఐ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కిన "ఊరు పేరు భైరవకోన" సినిమా విడుదలను నిలుపుదల చేయాలని హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో విశాఖపట్నంకు చెందిన ప్రముఖ ఫిలిం డిస్ట్రిబ్యూటర్ బత్తుల సత్యనారాయణ (వైజాగ్ సతీష్) కేసు వేసిన సంగతి తెలిసిందే. ఆ మధ్య వచ్చిన "ఏజెంట్ సినిమా డిస్ట్రిబ్యూషన్ హక్కులు మూడు రాష్ట్రాలు అయిన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటకలకు ఐదు సంవత్సరాల పాటు తనకు చెందిన గాయత్రి దేవి ఫిలిమ్స్ కు అందజేస్తామని అగ్రిమెంట్ నాకు రాసిచ్చి, తన వద్ద నుంచి 30 కోట్ల రూపాయలు తీసుకుని, అగ్రిమెంట్ ప్రకారం హక్కులు ఇవ్వకుండా వారు మోసగించారని పేర్కొన్నారు. మూడు రాష్ట్రాలకు కాకుండా కేవలం విశాఖపట్నం జిల్లా వరకు మాత్రమే హక్కులు ఇచ్చారని, ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో తదుపరి సినిమా విడుదలకు ముందు నా డబ్బులు చెల్లిస్తామని, లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ ఇచ్చి కూడా వారు సమాధానం చెప్పడం లేదని అన్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో నేను న్యాయం కోసం కోర్టుకు ఎక్కానని చెప్పారు. తన డబ్బులు ఇచ్చేంతవరకు సినిమా విడుదల కాకుండా స్టే విధించాలని కోరుతూ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో కేసు వేసిన నేపథ్యంలో గురువారం వాదనలు జరిగాయి. ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు న్యాయమూర్తి సినిమా మీద స్టే విధించే కేసును ఏప్రిల్ 12కి వేశారు. దీంతో ఇప్పటివరకు సినిమాకు ఉన్న అడ్డంకులు తొలగినట్టు అయింది.



ఫీమేల్ ఓరియంటెడ్‌లకూ

సీక్వెల్స్ సిద్ధం

ఇండస్ట్రీలో వంద కోట్ల స్టామినా మేల్ ఓరియంటెడ్ కమర్షియల్ లకే ఉంటుందా? అంటే, వెంటనే యస్ అనే మాట వినిపిస్తుంది. స్టోరీలో సత్తా ఉంటే, ఫీమేల్ ఓరియంటెడ్ లూ ఆ రేంజ్‌లో కలెక్ట్ చేయొచ్చని అంటున్నారు ట్రేడ్ పండిట్స్. కథల మీదా, కమర్షియల్ సక్సెస్ మీద, ప్రేక్షకాదరణ మీదా ఉన్న నమ్మకంతోనే ఫీమేల్ ఓరియంటెడ్ లకూ సీక్వెల్స్ సిద్ధం చేయడానికి మేకర్స్ ముందుకొస్తున్నారన్నది వారి మాట. భామా కలాపం చూసిన వారందరూ ఎక్సలెంట్ రైటింగ్ అని మెచ్చుకున్నారు. ప్రియమణికి టైలర్ మేడ్ కేరక్టర్ అన్నారు. అందుకే ఆహా ఓటీటీలో అద్భుతమైన సక్సెస్ అందుకుంది భామా కలాపం. ఆ కు వచ్చిన స్పందన చూసిన మేకర్స్ వెంటనే సీక్వెల్ మీద ఫోకస్ చేశారు. బామా కలాపం2 ఇప్పుడు ట్రెండింగ్ టాపిక్. ప్రమోషనల్ కంటెంట్‌లో ప్రతి డైలాగూ ఎంటర్‌టైనింగ్‌గా ఉంది... ఆహాలో ఈ నెల 16న విడుదల కానుంది బామా కలాపం2. అంజలి హీరోయిన్‌గా నటించిన గీతాంజలి. హారర్ జోనర్‌లో ఈ అప్పట్లో పెద్ద విజయాన్ని అందుకుంది. ఇప్పుడు అదే జోనర్‌ని కంటిన్యూ చేస్తూ ఆమె నటిస్తున్న గీతాంజలి మళ్లీ వచ్చింది. ఈ సారి ఈ కథలో ఇంకేం ఎలిమెంట్స్ ని పొందుపరుస్తారోననే ఆసక్తి ఈ జోనర్ లవర్స్ లో బాగానే కనిపిస్తోంది. ఈ మధ్య రీఎంట్రీలో మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టితో మంచి హిట్ అందుకున్నారు అనుష్క. ఆమె నటించిన భాగమతికి సీక్వెల్ చేస్తామని ఆల్రెడీ ప్రకటించారు మేకర్స్. ప్రస్తుతం ఓ మలయాళ షూటింగ్‌లో ఉన్నారు అనుష్క శెట్టి. అది పూర్తికాగానే భాగమతి ప్రాజెక్టులో ఇన్వాల్వ్ అవుతారన్నది ఫిల్మ్ నగర్ న్యూస్. ఇటు సమంత కూడా ఫ్యామిలీమేన్3కి ప్రిపేర్ అవుతున్నారు. వెబ్ సీరీస్ పరంగానే కాదు, పరంగానూ ఆమె ఖాతాలో ఓ సీక్వెల్ ఉంది. మయోసైటిస్ సోకడానికి ముందు ఆమె నటించిన యశోద. ఈ కు సీక్వెల్ చేసే ఆలోచనలున్నాయని గతంలో మేకర్స్ హింట్ ఇచ్చారు. ఇప్పుడు సమంత కమ్‌బ్యాక్ టైమ్‌లో ఆ ప్రాజెక్టు మీద కూడా హోప్స్ పెంచుకుంటున్నారు సామ్ ఫ్యాన్స్.




TEASER
MILLION DOLLAR STUDIOS
NEVER FORGET THIS LOVER ON THIS VALENTINE'S DAY
TRUE LOVER

ఓటీటీలోకి .. 'డంకీ'

పఠాన్, జవాన్ వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ నటించిన సినిమా 'డంకీ'. రాజ్‌కుమార్ హిరానీ తెరకెక్కించిన ఈ చిత్రం తాప్సీ పొన్ను హీరోయిన్‌గా నటించగా.. విక్కీ కౌశల్, బొమన్ ఇరానీ ప్రధాన పాత్రల్లో నటించారు. అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రం సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. డంకీ సినిమా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. నిజానికి ఈ సినిమా జనవరిలోనే ఓటీటీలోకి రావాల్సి ఉంది. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా ఎలాంటి ముందుస్తు ప్రకటన లేకుండానే.. నెట్‌ఫ్లిక్స్ స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి తెచ్చింది. గురువారం (ఫిబ్రవరి 15) అర్ధరాత్రి నుంచి డంకీ సినిమా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చేసింది.

ఎమోషనల్ లవ్ స్టోరీ

మణికందన్, శ్రీ గౌరిప్రియ హీరోహీరోయిన్లుగా నటించిన లేటెస్ట్ మూవీ ట్రూ లవర్..ఈ చిత్రానికి ప్రభురామ్ వ్యాస్ దర్శకత్వం వహించాడు. తమిళంలో లవర్ పేరుతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ మూవీని తెలుగులో ట్రూ లవర్‌గా డైరెక్టర్ మారుతి మరియు బేబీ ప్రొడ్యూసర్ ఎస్కేఎన్ కలిసి రిలీజ్ చేశారు.యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ ఈ మూవీని తెరకెక్కించాడు. అపనమ్మకం మరియు అభద్రతా భావంతో కూడిన ఏ ప్రేమ నిలబడదనే పాయింట్‌తో దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ ఈ సినిమాను తెరకెక్కించాడు. ఇదిలా ఉంటే ట్రూ లవర్ మూవీ థియేటర్లలో రిలీజైన నెల రోజుల్లోనే ఓటీటీలోకి రాబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎమోషనల్ లవ్ స్టోరీ గా రూపొందిన ట్రూ లవర్ మూవీ మార్చి 8 నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు సమాచారం..

SHRI S.CHANDRASEKHAR
Former Secretary, Department of Science & Technology
Government of India

చైతన్యలో ఘనంగా 12వ స్నాతకోత్సవ వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన చంద్రశేఖర్

డిగ్రీ పట్టాలను అందుకున్న విద్యార్థులు

వరంగల్ వాయిస్, హనుమకొండ : నగరంలోని కిషన్ పుర చైతన్య (డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం) వారి పన్నెండవ స్నాతకోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్.చంద్రశేఖర్, మాజీ సెక్రెటరీ, డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం విచ్చేసి స్నాతకోత్సవ సందేశం ఇచ్చారు. గత మూడు దశాబ్దాలుగా, చైతన్య సంస్థలు ప్రస్తుతం చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ అనేక అవార్డులు, ప్రశంసలతో నాణ్యమైన విద్యను అందించడంలో స్థిరమైన, అద్భుతమైన పురోగతిని సాధించాయని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్లను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, "బలమైన పునాదితో మాత్రమే కాకుండా,విశ్లేషణాత్మక పరాక్రమం, వినూత్న ఆలోచనలు, సానుభూతి లక్షణాలను సజావుగా మిళితం చేసే విలక్షణమైన నాయకులుగా ఎదగాలని సూచించారు. తాజా వ్యవస్థాపక ప్రయాణాలను ప్రారంభించినా లేదా స్థాపించబడిన సంస్థలలో వృద్ధికి నాయకత్వం వహించినా, విజయాన్ని సాధించడానికి నిరంతర అంకితభావం" అవసరమన్నారు. విశ్వవిద్యాలయ అభ్యర్ధన మేరకు, యూజీసీ సలహాతో భారత ప్రభుత్వపు విద్యా మంత్రిత్వ శాఖ, ఉన్నత విద్యా శాఖ విభాగం, జులై 21, 2023 న, ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ అనుమతితో విశ్వ విద్యాలయాన్ని హైదరాబాద్ కు మార్చామని తెలిపారు. విద్యా సంవత్సరం మధ్యలో అనుమతి రావటం వల్ల 2023-24 సంవత్సరంలో కూడా హనుమకొండ ప్రాంగణంలో కూడా కొన్ని కోర్సులలో ప్రవేశాలు వారి ఇచ్చిన అనుమతితో చేసుకున్నామన్నారు. ప్రస్తుతం చైతన్య (డీమ్డ్ టు బి విశ్వవిద్యాలయం) 24సంస్థలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నదని తెలిపారు. ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)తో అకడమిక్ ఇంటర్ ఫేస్ ప్రోగ్రాంలో బీఎస్సీ, బీబీఏ విద్యార్థులకు కోర్సు ప్రవేశపెట్టి, అవగాహన ఒప్పందం క్రింద విద్యను అభ్యసించిన విద్యార్థులకు అదే కంపెనీలో ఉద్యోగాలు లభించే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ అయిన ఐబీఎంతో జాయింట్ డిగ్రీ ప్రోగ్రామ్ క్రింద అన్నీ కోర్సులకు విద్యను అందించే అవగాహన ఒప్పందం, ఐసీటీ , హిందూస్థాన్ బేక్ టెక్, సీఎస్ ఐ , తెల్సా డయోగ్నోస్టిక్స్, వీకేర్ బయోలాబ్స్, అజారా హెల్త్ అండ్ మెడికేర్ వంటి సంస్థలతో వివిధ అంశాలలో అవగాహన ఒప్పందంతో పాటు, విశ్వవిద్యాలయం 5 సంస్థాగత పేటెంట్ హక్కులను, 5 డిసైన్ పేటెంట్ హక్కులను, 2 కాపీ రైట్ హక్కులు, 17 మంది అధ్యాపకులు వివిధ విభాగాలలో పేటెంట్స్ మొత్తం 112 పేటెంట్ ప్రచురణలను పొందియున్నారన్నారు. అధ్యాపకులు ఇప్పటివరకు 35 పుస్తకాలను, 22 పుస్తకాల భాగాలను ప్రచురించారని ఈ విద్యా సంవత్సరంలో 06 జాతీయ,అంతర్జాతీయ సెమినార్లను వివిధ శాఖల వారు నిర్వహించినారని తెలిపారు.ఇప్పటివరకు 88 మంది అధ్యాపకులు, 9 కోసూపర్వైజర్స్ పర్యవేక్షణలో 544 పరిశోధకులు పీహెచ్డీ కోసం పరిశోధనలు కొనసాగిస్తున్నారన్నారు . అలాగే 45 మంది పరిశోధకులు పీహెచ్డీ పరిశోధనల సిద్ధాంత గ్రంధాలను సమర్పించగా 12 మంది పరిశోధకులు పి హెచ్ ఓ పట్టాలను పొందారని అన్నారు.ఈ స్నాతకోత్సవంలో ఆరుగురు వారి పీహెచ్డీ పట్టాలను తీసుకున్నారని అన్నారు.ప్రతిభ గల పరిశోధనలు చేసిన అధ్యాపకులకు "చైతన్యం" పేరిట బంగారు పతకాలను అందజేశారని తెలిపారు. ఈ 12వ స్నాతకోత్సవంలో మొత్తం 756 మంది విద్యార్థులు తమ డిగ్రీ పట్టాలను పొందారని ఈ డిగ్రీ గ్రహీతలను బంగారు పతకాలు సాధించిన విజేతలను అతిథులు అభినందించారు. గౌరవ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సమితి నాయకుడు ఇనుగాల పెద్ది రెడ్డి, డాక్టర్ ఎ. కళ్యాణ్ చక్రవర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, డా.రెడ్డీస్ ల్యాబ్, హైదరాబాద్, వ్యవస్థాపకులు, కులపతి, డా సీహెచ్ వి.పురుషోత్తమ రెడ్డి, ఉప కులపతి ఆచార్య జి.దామోదర్, వైస్ ప్రెసిడెంట్ శ్రీ విక్రమ్ రెడ్డి, సీఏఓ డా.సీహెచ్.సాత్విక, డా.వీర వెంకటయ్య, రిజిస్ట్రార్, ఎం.రవీందర్, డీన్లు, అధ్యాపకులు పాల్గొన్నట్లు ఏఆర్, పీఆర్ఓ గాదె రాంబాబు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.

మేడారం జాతరకు ఆర్టీసీ పకడ్బందీ ఏర్పాట్లు

ఆరు వేల బస్సులు రెడీ

భక్తుల రద్దీకి తగ్గట్టుగా ప్రత్యేక బస్సులు

వరంగల్ వాయిస్, మేడారం : ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. భక్తులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు 6 వేల ప్రత్యేక బస్సులను నడుపుతోంది. మేడారం శ్రీ సమ్మక సారలమ్మ జాతర ఈ నెల 21 నుంచి 24 వరకు జరుగుతుండగా.. భక్తుల రద్దీ దృష్ట్యా ఈ నెల 18 నుంచి 25వ తేది వరకు 8 రోజుల పాటు ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మేడారం జాతరకు అమల్లో ఉన్నందున.. ఈ జాతరను టీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ స్కీం అమల్లోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజు సగటున 9.02 లక్షల మంది అదనంగా టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడారం జాతరకు 30లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తోన్న టీఎస్ఆర్టీసీ.. భక్తుల రద్దీకి తగ్గట్టుగా ప్రత్యేక బస్సులు నడిపేలా అన్ని చర్యలు తీసుకుంటోంది. ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల నుంచి మేడారానికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఆయా జిల్లాల్లో 51 ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లను సంస్థ గుర్తించింది. ఇతర రాష్ట్రాల నుంచి పెద్దపల్లి, మహబుబాబాద్, కాజీపేట, వరంగల్ రైల్వే స్టేషన్లకు భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో క్యాంపులను ఏర్పాటు చేసి.. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను సంస్థ చేసింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి కూడా మేడారానికి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. అందుకు ఎంజీబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్ లో క్యాంపులను ఏర్పాటు చేసింది. మేడారం జాతరలో దాదాపు 15 వేల మంది ఆర్టీసీ సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు. వారికి వసతి, భోజనం విషయంలో ప్రత్యేక చర్యలను సంస్థ తీసుకుంటోంది. సిబ్బందికి సరిపడా రెస్ట్ రూంలను నిర్మించింది.

జాతరకు టీఎస్ఆర్టీసీ ఏర్పాట్లులివే!

- ◆ మేడారంలో 55 ఎకరాల విస్తీర్ణంలో తాత్కాలిక బస్టాండ్తో కూడిన బేస్ క్యాంప్ ఏర్పాటు
- ◆ ఈ బేస్ క్యాంప్ లో సిబ్బంది కి వసతి భోజన సౌకర్యం,7కిలోమీటర్ల పొడవున 50క్యూ లైన్లు
- ◆ తాడ్వాయి, కామారాల్లో దాదాపు 30 ఎకరాల విస్తీర్ణంలో 5 చోట్ల 2వేల బస్సుల పార్కింగ్ ప్రాంతాలు
- ◆ తిరుగు ప్రయాణ భక్తులకు టికెట్ల జారీకి తాడ్వాయిలో 7ఎకరాల స్థలంలో ఎమర్జెన్సీ టికెట్ ఇష్యూయింగ్ కేంద్రం
- ◆ బస్సుల మెయిన్ టెన్స్ కోసం గట్టమ్మ తల్లి దేవాలయం, మేడారం,పస్రాలలో గ్యారెజీలు

భక్తుల ఇంటికే ప్రసాదం..

తెలంగాణ కుంభమేళాగా ప్రాచుర్యం పొందిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లలేని భక్తుల కోసం ఒక పవిత్ర కార్యానికి టీఎస్ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. గత జాతరలో మాదిరిగానే ఈసారి కూడా శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల ప్రసాదాన్ని భక్తులు ఇంటికి చేర్చే సేవను అందిస్తోంది. ఈ మేరకు దేవాదాయ శాఖతో టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం ఒక ఒప్పందం కుదుర్చుకుంది. దేవస్థానం నుంచి అమ్మవార్ల ప్రసాదంతో పాటు పసుపు, కుంకుమలను భక్తులకు సంస్థ అందజేయనుంది.ఈ నెల 14 నుంచి 25వ వరకు ఆన్లైన్/ఆఫ్ లైన్ లో అమ్మవార్ల ప్రసాదాన్ని భక్తులు బుకింగ్ చేసుకునే సదుపాయాన్ని టీఎస్ఆర్టీసీ కల్పించింది. భక్తులు రూ.299 చెల్లించి సమీపంలోని టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ (కార్గో) కౌంటర్లలో, పీసీసీ ఏజెంట్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ల వద్ద మేడారం ప్రసాదాన్ని బుకింగ్ చేసుకోవచ్చు https://rb.gy/q5rj లింక్ పై క్లిక్ చేసిగానీ లేదా పేటీఎం ఇన్ సైడర్ యాప్ లోనూ అమ్మవార్ల ప్రసాదాన్ని బుక్ చేసుకోవచ్చు.


తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

మేడారం జాతరకు కేంద్రం నిధుల కేటాయింపు

శ్రీశ్రీశ్రీ సమ్మక్క-సారలమ్మ అమ్మవారల గద్దెలు

వరంగల్ వాయిస్, హైదరాబాద్ : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన ఆదివాసీ జాతరైన మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటయించింది. మేడారం జాతర నిర్వహణకు కేంద్రం రూ.3 కోట్లు ప్రకటించింది. కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి శుక్రవారం మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం రూ. 3 కోట్ల నిధులు కేటాయించిందని ఆయన తెలిపారు. కాగా, వనదేవతలు సమ్మక్క, సారలమ్మల మేడారం జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.75 కోట్ల నిధులు కేటాయించింది. జాతర నిర్వహణను చూసే వివిధ శాఖలకు ఈ ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కాగా, ప్రభుత్వం మేడారం జాతర నిర్వహణకు ఏర్పాట్లన్నీ చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. వివిధ కారణాల వల్ల జాతరకు వెళ్లలేని భక్తులు సైతం వనదేవతలకు మొక్కులు తీర్చకునేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ అవకాశం కల్పించింది. ఆన్ లైన్ ద్వారా సమ్మక్క, సారలమ్మలకు మొక్కు చెల్లించుకునే వెసులు బాటు కల్పించింది. ఇక, ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు మేడారం జాతర జరగనున్న విషయం తెలిసిందే. మేడారం జాతరకు ఇప్పటికే ములుగు సర్వం సిద్ధం కాగా.. జాతర ప్రారంభం కాకముందే వనదేవతలకు భక్తులు పెద్ద ఎత్తున మొక్కులు చెల్లించుకుంటున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com